ప్రజాశక్తి

శనివారం 23 ఆగస్టు 2025

8 పేజీలు





విశాఖపట్నం అనకాపల్లి

ఉక్కును ప్రైవేటీకరించొద్దు

- జివిఎంసి కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానం
- మూడు గంటలకుపైగా స్టీల్‌ప్లాంట్ అజెండాపైనే చర్చ
- మేయర్ పోడియం వద్ద విపక్షాల నిరసన
- కార్పొరేటర్లంతా ఒకే గొంతుకై 'ఉక్కు పక్షం' వహించాలి : సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు
- మొత్తంగా 151 అంశాలపై చర్చ, మూడు మినహా అన్నీ ఆమోదం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దని జివిఎంసి కౌన్సిల్ శుక్రవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇంతవరకూ ఎప్పుడూ జరగని విధంగా కేవలం ఉక్కు అంశం అజెండాగానే మూడు గంటలకుపైగా చర్చ సాగింది. సమావేశం చాలాసేపు స్తంభించింది. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' నినాదాలు హోరెత్తాయి. మొత్తంగా చూసినప్పుడు ఈ సమావేశంలో పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో పలువురు శాసనసభ్యులు, కార్పొరేటర్లతోపాటు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, ఉన్నతాధికారులతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రధాన అజెండాలోని 84 అంశాలు, టేబుల్ అజెండాలో 67 అంశాలు కలిపి మొత్తంగా 151 అంశాలు పొందుపరచగా, వాటిపై సభ్యులు చర్చించారు. ప్రధాన అజెండాలోని మొదటి అంశంలో నాలుగు అంశాలపై చర్చ జరిగింది. 40, 41 అంశాలను వాయిదా వేశారు. టేబుల్ అజెండాలోని 67వ అంశాన్ని వాయిదా వేశారు.



మేయర్ పోడియంను ముట్టడించిన విపక్ష కార్పొరేటర్లు

ఉక్కుపై చర్చ సాగిందిలా..

'విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 46 ముక్కలు చేసి కాంట్రాక్టర్లకు ఇవ్వాలన్న విధానాన్ని తిరస్కరించాలని, ఐదు వేల మంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపుపై కౌన్సిల్ ఏకమొత్తంగా నిరసన గళమెత్తాలని, కేంద్రం ప్రకటించిన 100 శాతం వ్యూహాత్మక అమ్మకాన్ని వెనక్కి తీసుకునేలా, ప్రైవేటీకరణ చర్యలు నిలుపుదల చేసేలా కార్పొరేటర్లంతా పార్టీలకు అతీతంగా ఒకే గొంతుకై 'విశాఖ ఉక్కు పక్షం' వహించాలని కోరుతూ సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కౌన్సిల్ సభలో తొలుత మాట్లాడారు. దీంతో ఒక్కసారిగా జివిఎంసి సర్వసభ్య సమావేశం వేడెక్కింది. అప్పటికే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కౌన్సిల్‌లోకి నల్ల దుస్తులతో అడుగుపెట్టిన వైసిపి కార్పొరేటర్లు ఒక్కసారిగా ఉక్కులో జరుగుతున్న విభాగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు అందుకున్నారు.



టిడిపి, వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం



ఉక్కు ప్రైవేటీకరణపై నిలదీస్తున్న సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, పక్కన స్టాలిన్

టిడిపి, జనసేన కార్పొరేటర్లు స్టీల్‌ప్లాంట్‌పై చర్చను అడ్డుకునే ప్రయత్నం చేసినా ఒక్కసారిగా విపక్ష కార్పొరేటర్లంతా మేయర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేశారు. దీంతో ఒక్కసారిగా జివిఎంసి కౌన్సిల్ ప్రారంభంలోనే రసాభాసగా మారింది. టిడిపి, వైసిపి కార్పొరేటర్లు, మిగతా 2లో..

దేవుడి పేరిట దందాకు సిద్ధం!

వార్త 4లో..

వికలాంగ పింఛన్లకు ఎసరు

వార్త 3లో..

ఎగుమతుల్లో 9.82శాతం వృద్ధి

వార్త 8లో..

ప్రో కబడ్డీ లీగ్‌కు విశాఖ ఆతిథ్యం

29 నుంచి సీజన్ 12 ప్రారంభం - తెలుగు టైటాన్స్ జట్టు ప్రకటన



తెలుగు టైటాన్స్ జట్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్‌కు విశాఖ ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఈ నెల 29 నుంచి అక్టోబర్ 23 వరకూ ఈ లీగ్ సాగనుంది. ఈ సందర్భంగా శుక్రవారం విశాఖలో తెలుగు టైటాన్స్ తమ కొత్త జట్టును ప్రకటించింది. ఇతర 11 జట్లలాగే టైటాన్స్ కూడా 18 లీగ్ దశ మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్‌దశ ముగిసిన తర్వాత మొదటి ఆరు జట్లు ప్లే ఆఫ్ రౌండ్‌లోకి ప్రవేశిస్తాయని నిర్వాహకులు తెలిపారు. తెలుగు టైటాన్స్ జట్టు యజమాని శ్రీనివాస్ శ్రీరామనేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ సంవత్సరం ప్రో కబడ్డీలీగ్‌ను విశాఖపట్నంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు టైటాన్స్ సిఇఒ త్రినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల తరువాత ప్రోకబడ్డీ లీగ్ మళ్లీ విశాఖపట్నానికి రావడం సంతోషంగా ఉందన్నారు. తెలుగు టైటాన్స్‌కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుందన్నారు. జియో హాట్‌స్టార్‌లో ఉచితంగా చూడవచ్చునని తెలిపారు.

తెలుగు టైటాన్స్ జట్టు ఇదే

కెప్టెన్: విజయ్ మాలిక్, వైస్ కెప్టెన్: శుభం షిండే, డిఫెండర్స్: అజిత్ పాండురంగ్ పవార్, సాగర్, అంకిత్, అవి దుహాన్, బంటు, శుభం షిండే, అమేన్, అమీర్ హుస్సేన్ ఎజ్లాలి, మిగతా 2లో..



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అంగముత్తు

గ్రీన్ పోర్టు విధానాలపై దృష్టి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: వైజాగ్ స్కిల్ సెయిల్ 2025 స్కిల్ డెవలప్‌మెంట్ కాన్‌క్లేవ్ విత్ గ్రీన్‌పోర్ట్ స్టార్టప్‌ను పోర్ట్ అథారిటీ శుక్రవారం నోవాటెల్ హోటల్ వేదికగా శుక్రవారం నిర్వహించింది. పోర్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ సముద్రరంగ నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా, సుస్థిర, గ్రీన్‌పోర్ట్ విధానాలపై దృష్టి సారించిన వినూత్న స్టార్ట్-అప్స్‌కు ప్రోత్సహించడం లక్ష్యంగా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ, పరిశ్రమ, విద్యారంగ నిపుణులు, పోర్ట్ కీలక భాగస్వాములు పాల్గొని నైపుణ్యాభివృద్ధి, వ్యాపారారంభ అవకాశాలు, పర్యావరణహిత పోర్ట్ పరిష్కారాలపై పలు సెషన్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు. 'వికసిత్ భారత్ 2047' దృష్టి కోణానికి మిగతా 2లో..

సమాజాన్ని ప్రభావితం చేసే సినిమా

- విద్యా వ్యవస్థలోని పరిస్థితులను కళ్లముందుంచిన 'యూనివర్సిటీ పేపర్ లీక్'
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు



మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆర్.నారాయణమూర్తి దర్శకత్వంలో వచ్చిన సినిమా 'యూనివర్సిటీ పేపర్ లీక్'ను ప్రజలందరూ ఆదరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం పూర్ణా మార్కెట్ వద్దగల శ్రీ కాంతి థియేటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాలో ప్రస్తుతం విద్యా వ్యవస్థలో ఉన్న పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. నేడు కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీని, విద్యావ్యవస్థను పక్కదోవ పట్టించే విధానాన్ని, మార్కులు కోసం పరీక్ష పేపర్లు కొనుక్కోవడం, ర్యాంకుల ప్రచారం కోసం చేస్తున్న మోసాలను, విద్యను సరుకుగా మార్చే విధానాన్ని సినిమాలో బాగా చూపించారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లక్ష్యాన్ని కూడా ఈ సినిమా ద్వారా తెలియజేశారన్నారు. సాధారణ ప్రజలు ఫీజులు కట్టలేక పడుతున్న ఇబ్బందులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, హాల్ టిక్కెట్లు ఇవ్వక ఆత్మహత్య చేసుకొనే ఉదంతాలను ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారన్నారు. ఇప్పటి పరిస్థితులను ప్రజలకు తెలియజెప్పేందుకు ఈ సినిమా ఉపయోగ పడుతుందన్నారు. శ్రీకాంతి థియేటర్‌లో ఈ సినిమా బెనిఫిట్ షో వేయగా సిహెచ్.నర్సింగరావు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఎస్ఎఫ్ఐ యూనివర్శిటీ కమిటీ కార్యదర్శి వెంకటరమణ, అధిక సంఖ్యలో విద్యార్థులు తిలకించారు.

మొదటి పేజీ తరువాయి..

ప్రో కబడ్డీ లీగ్‌కు విశాఖ ఆతిథ్యం

రాహుల్ దగర్

ఆల్ రౌండర్స్: శంకర్ భీంరాజ్ గడ్డె, విజయ్ మాలిక్, భరత, గణేష్ పార్కి, రైడర్స్: చేతన్ సాహు, నితిన్, రోహిత్, ప్రఫుల్ సుదామ్ జావరే, జై భగవాన్, మన్జీత్, ఆశిష్ నార్వాల్, హెడ్ కోచ్: కృష్ణన్ కుమార్ హుడా,

అసిస్టెంట్ కోచ్: రమేష్ కుమార్, ఎస్అండ్‌సి కోచ్: సందేశ్, మేనేజర్: మెర్విన్ నల్లా, ఫిజియో: డాక్టర్ అర్జున్ పురాణిక్ హెచ్ఎల్

గ్రీన్ పోర్టు విధానాలపై దృష్టి

అనుగుణంగా తక్షణ దీర్ఘకాలిక ప్రణాళికలను వివరించారు. విశాఖపట్నం సముద్రరంగంలో అపారమైన అవకాశాలను కలిగి ఉందని, అలాగే విశాఖను దేశంలో అగ్రగామి సముద్ర నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా మార్చేందుకు మంత్రిత్వశాఖ చేపడుతున్న పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోర్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారాన్ని ఇస్తోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యం తో ఉందన్నారు. నీతిఆయోగ్ విశాఖపట్నాన్ని పోర్ట్ రంగంలో కీలకవృద్ధి కేంద్రంగా గుర్తించిందని ఆయన చెప్పారు. పోర్ట్ ప్రతీ సంవత్సరం సుమారు 5,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, 2030 నాటికి 50,000 మందికి, 2047 నాటికి 5 లక్షల మందికి శిక్షణ అందించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు పారిశ్రామికవేత్తలుగా అవతరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే పొడవైన సముద్ర తీరం ఉన్నందున సముద్రరంగాన్ని ప్రధాన రంగంగా గుర్తించామని, పోర్టు ఆధారిత తయారీరంగాన్ని అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, అలాగే నైపుణ్యసంపన్న మానవ వనరుల తయారీ అత్యవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న పోర్ట్స్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆర్. లక్ష్మణన్ మాట్లాడుతూ పోర్టుల మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి సముద్రరంగ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిప్ బిల్డింగ్ క్లస్టర్లను అభివృద్ధి చేయడానికి, ఐఐయు, సిఇఎంఎస్ సంస్థలతో భాగస్వామ్యం ప్రతిపాదనను ముందుకు తెచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో పోర్ట్ ల మంత్రిత్వ శాఖ కార్యదర్శి టి.కె.రామచంద్రన్, ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ ఎన్. శ్రీధర్, పోర్ట్ వైస్ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబె, పలు బిజినెస్ స్కూల్స్ విద్యార్థులు . సముద్రరంగ నిపుణులు పాల్గొన్నారు.

మునిగిన ఫిషింగ్ బోటు : జాలర్లు సురక్షితం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో, చేపల వేటకు వెళ్లిన ఫిషింగ్ బోటు ఐఎన్‌డిఎపిబి5 ఎంఎం -817 ప్రమాదవశాత్తు నీట మునిగింది. అయితే బోటులో ఐదుగురు జాలర్లు మరో బోటు ఎక్కి సురక్షితంగా ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్నారు. ప్రమాదం నుంచి బయటపడ్డ జాలర్లు రాష్ట్ర మరపడవల సంఘం కార్యాలయంలో మీడియాతో, మాట్లాడుతూ తాము చేపల వేట సాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు బోట్‌లోకి నీరు చేరడంతో ఈ సంఘటన జరిగిందన్నారు.

రూ. 1.20 కోట్ల సొత్తు రికవరీ

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖ పోలీస్ కమిషనరేట్ లో 2025 జులై నెల రికవరీ మేళాను శుక్రవారం నగర పోలీస్‌కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నగర పోలీస్‌కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ గడిచిన 2025 జులైలో 101 కేసులు నమోదయ్యాయని, అందులో 64 కేసులను విజయవంతంగా చేధించామని 66 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. చోరీ కాపాడిన సొత్తులో రూ.83,08,150 విలువగల వస్తువులు, నగదుతో పాటు రూ. 37,50,000 విలువ గల 259 మొబైల్ ఫోన్ లను కలుపుకుని మొత్తం రూ. 1,20,58,150 విలువగల సొత్తును రికవరీ చేయడం జరిగిందని రికవరీ చేసిన వస్తువులను మేళా ద్వారా బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న జివిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని,టిడిపి విశాఖపట్నం జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంత లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట తెలుగు మహిళ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఉక్కును ప్రైవేటీకరించొద్దు

(మొదటి పేజీ తరువాయి..) ఫ్లోర్ లీడర్ల మధ్య పరస్పరం వ్యక్తిగత దూషణలతో కలహించుకునే పరిస్థితి నెలకొంది. పరిస్థితి చేయిజారిపోకుండా మేయర్ పీలా శ్రీనివాసరావు చూశారు. 'మీకేం కావాలో కాగితంపై రాసి వివరంగా ఇవ్వండి.. తర్వాత చర్చిద్దాం' అంటూ ఐదు నిమిషాల వ్యవధి ఇచ్చి కౌన్సిల్‌ను వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా డాక్టర్ బి.గంగారావు చర్చను ప్రారంభించే సమయంలో టిడిపి కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, జగన్ చర్చను అడ్డుకునే యత్నాలు చేశారు. రూ.వేల కోట్లు ప్యాకేజీని కేంద్రం నుంచి టిడిపి సాధించిందని, వాటి గురించి మాట్లాడండని వారు తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడాలని ముందు మీరంతా డిమాండ్ చేయాలంటూ సిపిఎం, సిపిఐ, వైసిపి కార్పొరేటర్లంతా వారికి ప్లకార్డులు చూపించి పెద్దపెట్టున నినాదాలు చేశారు. తుదకు విశాఖ ఉక్కును రక్షించుకోవడానికి జివిఎంసి కౌన్సిల్‌లో ఏడు తీర్మానాలను ఏకగ్రీవంగా చేశారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పంపాలని కౌన్సిల్‌లో సభ్యులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు.

విభాగాల కాంట్రాక్టీకరణే.. ప్రైవేటీకరణ కాదు :బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

స్టీల్‌ప్లాంట్‌లో జరుగుతున్న పరిణామాలన్నీ ఉక్కులో సామర్థ్యం పెంచే చర్యలేనని బిజెపి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. స్వయంగా తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్.మాధవ్‌తో మాట్లాడి స్పష్టత వచ్చాకే జివిఎంసిలో తాను ప్రకటిస్తున్నానని, 'వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదు' అని చెప్పుకొచ్చారు. పెట్టుబడుల ఉపసంహరణను కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందన్నారు. కేవలం సంస్థాగత విధానపరమైన నిర్ణయాల కోసమే ప్రయత్నిస్తున్నామన్నారు. 46 విభాగాలను స్టీల్‌ప్లాంట్‌లో యాజమాన్యం సరళీకరణ చేస్తోందని తెలిపారు. ఇప్పటికే 700 నుంచి 1000 మంది కాంట్రాక్టర్లు ఉన్నారని, వారందరినీ సమన్వయం చేసుకోవడం కష్టమౌతోందని తెలిపారు. అందుకే 'కాంప్రహెన్సివ్ కాంట్రాక్ట్ సిస్టమ్' కిందకు అందరినీ తెస్తున్నామన్నారు. 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తోలుత ఆ తర్వాత 10 మిలియన్ టన్నులకు విస్తరించే యోచనలోనే ఇదంతా జరుగుతోందన్నారు. ఇప్పుడు జరుగుతున్నదంతా విభాగాల కాంట్రాక్టీకరణేనని, ప్రైవేటీకరణ కాదని చెప్పుకొచ్చారు.

స్పష్టంగానే చెప్పిన జివిఎంసి కమిషనర్

'విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కాదన్నా కేంద్రమే ప్రకటన చేయాలి. ఆపే అవకాశం కేంద్రానికే ఉంది. విశాఖ నగరానికి సంబంధించిన ఉక్కు కర్మాగారం కాబట్టి జివిఎంసి కౌన్సిల్‌లో చర్చించడం మంచిదే' అని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ కౌన్సిల్ సభలో శుక్రవారం మధ్యాహ్నం రసాభాస నెలకొన్న సమయంలో వెల్లడించడంతో అంతా ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం అలుముకుంది.

టిడిఆర్‌లు, కోడిమాంసం వ్యర్థాలు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులపై చర్చ

ఈ సమావేశంలో 22, 78వ వార్డు కార్పొరేటర్లు కోరిన టిడిఆర్‌ల మంజూరు, కోడి మాంసం వ్యర్థాల తరలింపు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు సంబంధించిన అజెండాలో పొందుపరిచిన తొలి అంశంపై సుదీర్ఘంగా చర్చ సాగింది. టిడిఆర్ మంజూరుకు సంబంధించి సభ్యులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు జివిఎంసి కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా కోడి మాంసం వ్యర్థాలకు సంబంధించి జరిగిన చర్చలో ప్రస్తుత కాంట్రాక్టర్లు కాకుండా కొత్తవారిని నియమించాలని పలువురు సభ్యులు త్వరగా సాధ్యాసాధ్యాలను చర్చించి నిర్ణయం తీసుకుంటామని మేయర్ హామీ ఇచ్చారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు సంబంధించి నగరంలో అభివృద్ధి చేసిన క్రీడా ప్రాంగణాలపై ప్రధానంగా చర్చ సాగింది. పలువురు కార్పొరేటర్లు ఈ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి తమకు ఎటువంటి సమాచారమూ ఇవ్వడం లేదని నిలదీయగా ఇకపై అటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తామని మేయర్ హామీ ఇచ్చారు. ఎంవిపి కాలనీలోని ఎస్3 స్పోర్ట్స్ ఏరినాకు సంబంధించి నిర్వాహకులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ము చెల్లించడం లేదని, దీనిపై చర్యలు చేపట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. మరో ప్రధాన అంశమైన జోన్ల పరిధిలో మార్పులపై పలువురు కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రధానంగా గాజువాక సమీపంలోని 79వ వార్డు 60 శాతం గాజువాక సమీపంలోనూ, 40 శాతం పెందుర్తి సమీపంలోనూ ఉండగా దీనిని పెందుర్తిలో చేర్చడం సరికాదని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తన వార్డులోని 80 శాతం ప్రాంతం గాజువాక నియోజకవర్గంలోనూ, 20 శాతం ప్రాంతం పెందుర్తి నియోజకవర్గంలోనూ ఉందని, దీనిని పెందుర్తి జోన్ - 2కు కేటాయించడం సరికాదని, సవరించి 78వ వార్డును గాజువాకలోనే కొనసాగించాలని అధికారులను డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రధాన అజెండాలోని 40వ అంశమైన టౌన్ వెండింగ్ కమిటీకి సంబంధించి ప్రతిపాదించిన సభ్యుల అంశంపైనా, స్ట్రీట్ వెండర్స్‌కు సంబంధించి కమిటలకు సంబంధించిన అంశాలపైనా చర్చ జరిగింది. తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో వాటిని వాయిదా వేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇంజినీరింగ్ పనులు, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాల బిల్లులు, బీచ్ ప్రాంతంలో గజ ఈతగాళ్ల నియామకం వంటి ఇతర అంశాల పైనా సుదీర్ఘంగా చర్చించి సభ్యులు ఆమోదం తెలిపారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE NARSIPATNAM
E.P.No. 24/2024 O.S. 69/2017

Between:
Pentakota Lakshmi ... DHR
And:
Besetty Baburao
Besetty Satyavathi ... J.D.Rs
Address of JDRS
1.Bhesetty Baburao
S/o. Chinnabbai, Age 57, D.No.52-01 7th Ward, Kotha Veedhi, Narsipatnam, Anakapalli District.
2.Bhesetty Satavathi,
W/o. Baburao, 7th Ward, D.No. 52-01, Kothaveedhi, Narsipatnam.

NOTICE TO JDRS

Please take notice that the above Execution petition filed by DHR against J.D.Rs in the above court. The Hon'ble Court ordered notice to JDRs. The J.D.R.s left Narsipatnam and they are not taking notices as such notice is ordered by publication. The above E.P. is posted to **1-9-2025** for your appearance. So you can attend the court personally or through advocate to represent the case on **1-9-2025 at 10-30 A.M.** failling which, the matter will be heard exparte.

(By Order)
CH.JAGGARAJU
M.VENKATA RAO PANTULU
Advocates
Narsipatnam,
Cell :9963094216

Narsipatnam,
Dt. 22-08-25

మహారాజశ్రీ విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు విశాఖపట్నం
G.O.P.No. 14/2025

బిట్వీన్:
శ్రీమతి సుందర రమ్యశ్రీ ... పిటీషనర్
మరియు:
నిల్ ... రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పిటీషనరు శ్రీమతి సుందర రమ్యశ్రీ భర్త లేటు సుందర గోవిందగారు తన మైనరు కుమారుడు సుందర యువన్ సాయి వెంకట ప్రసన్న మరియు మైనర్ కుమార్తె సుందర ధనని గార్లకు సంక్రమించిన జివిఎంసి పరిధిలో గల చినగంట్యాడ గ్రామము ప్లాట్ నెంబరు 68, సర్వేనెంబరు 74/1,2,3 మరియు సర్వేనెంబరు 74/10 పార్టులో గల 157.5 చ॥గ॥ ఖాళీ నివేశన స్థలంలో 2/3వ వంతు వాటాను మైనర్ల బాగు కోరి అమ్ముటకై పర్మిషన్ కోరుతూ G.O.P.No. 14/2025 అను పిటీషన్ విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు G.O.P.No. 14/2025 తేది: 12-09-2025 నాటికి వాయిదా వేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనాను ఎటువంటి ఆక్షేపణలు, క్లయిములు ఉన్నయెడల **తేది: 12-09-2025 ఉదయం 10-30 నిముషములకు** శ్రీ విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయమూర్తిగారి కోర్టు ముందు సదరు ఆక్షేపణలు వగైరాలు తెలియజేసుకోకున్నారు.

షెడ్యూలు ఆస్తి వివరం : విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రారు పరిధి గాజువాక మండలం, జివియంసి లిమిట్స్‌లో చేరిన చినగంట్యాడ గ్రామం తాలూకా సర్వేనెం. 74/1,2,3 మరియు 74/10లో చేరిన ప్లాటు నెం. 68గా గల 157.5 చ॥గ॥ లేక 131.690 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలంకి హద్దులు :
తూర్పు: ప్లాటునెం. 67రు స్థలం
దక్షిణం : సీతారామచంద్రగారి డాబాయిల్లు
పడమర: సిరసపల్లి నాగమణిగారి ప్లాటు నెం. 69రు ఖాళీ స్థలం
ఉత్తరం: 18 అడుగుల వెడల్పు గల రోడ్డు

ఆదిరెడ్డి శ్రీధర్
పోతల గౌతమ్
న్యాయవాదులు
Flat No.510, TSR Apartments, Sivajipalem, Visakhapatnam

మహారాజశ్రీ నర్సీపట్నం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
EP 10/2023 OS 169/2011

వాది/DHR : శ్రీ రాజగోపాల ఫైనాన్స్ తంగేడు తరుపున మేనేజింగ్ భాగస్వామి దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు తండ్రి బుచ్చి వెంకట రాజగోపాల రాజు
ప్రతివాది/JDR : కరక నర్సింహమూర్తి

వేలం ప్రకటన

పై నెంబరు అమలు బాకీ వగైరాలను రాబట్టే నిమిత్తం ప్రతివాది తాలూకా ఈ దిగువ షెడ్యూల్లు స్థిరాస్తిని తేది.28-08-2025 వేలం కొరకు వేలం వాయిదా వేసియున్నారు. కావున ఆసక్తి ఉన్నవారు **ఉదయం 10గంటల 30 నిమిషములకు** పై కోర్టులో హాజరయ్యి వేలం పాడుకొనవలెను.

వేలం తేది : 28-08-2025

షెడ్యూలు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ నాతవరం మండలం ఎల్లవరం దొండపేట గ్రామం నందు మెట్టు భూమి (జిరాయితీ) సర్వే నెం.175 నందు 1 ఎకరా 13 సెంట్లు, సర్వే నెంబరు 176/6 నందు 0.99 సెంట్లు కలదు. మొత్తం జిరాయితీ మెట్ట భూమి 2 ఎకరములు 12 సెంట్లు.

హద్దులు

తూర్పు - బోనికొండ
దక్షిణం - గవిరెడ్డి అమ్మన్న మరియు లాలం అచ్చిరాజు భూమి.
పడమర - R & B రోడ్డు (తుని-నర్సీపట్నం)
ఉత్తరం - అంకంరెడ్డి సూకన్న మరియు కొండ గార్ల భూమి.

డిహెచ్‌ఆర్ విలువ : రూ.8,00,000-00
మార్కెట్ విలువ : రూ.7,00,000/-
అమీన్ విలువ : రూ.

మెట్ల ప్రభాకర్
న్యాయవాది, నర్సీపట్నం
సెల్ : 8179154586, 7989015974

నర్సీపట్నం,
తేది.22-08-2025

మహారాజశ్రీ నర్సీపట్నం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S.No. 400 / 2023

బిట్వీన్:
బుద్దా చిట్టిమ్మ ... వాది
అండ్:
కొల్లు సహదేవుడు మరికొందరు ... ప్రతివాదులు

టు: కుందేటి అయ్యమ్మ, D/o. కొల్లు నారాయణరావు @ మునిలి హిందు, వయస్సు 32, R/o.గొల్లపేట, అనంతపద్మనాభం శివారు, పి.పురం నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా.

యిందలి ప్రతివాదిపై O.S.400/2023 పై దావా నిమిత్తం శ్రీకోర్టు వారు ఆదేశము ప్రకారం మీకు ఎన్నిసార్లు దావానమన్లు పంపించినను తీసుకొనందున శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు పంపిపెమైనది. సదరు విషయములు మీకు ఏట్టి ఆక్షేపణలున్నను **తే: 28-8-2025 దిన ఉదయం 10-30 గంటలకు** శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం చేయదురు.

వాయిదా తేది: 28-8-2025

కె.కొండలరావు
ఎం.ఎల్.ఎస్.రావు
అడ్వకేట్, నర్సీపట్నం
సెల్: 98492 51636

నర్సీపట్నం
తే:22-08-25

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P. 28/ 2024 O.S. No. 387/2022

Between:
Mokara Appanna ... Plaintiff/D.Hr
And:
Vankadara Tulasi Ram@ Tulasi ... Defendant/J.Dr

AUCTION NOTICE

In the above suit the Execution petition total amount is Rs. 3,88,012=00 Ps (Rupees Three Lakhs Eighty Eight Thousand and Twelve only) and the total amount has to be realized from the J.Dr and the J.Dr is having complete possession and enjoyment over the below mentioned Auction schedule property. The Honourable Principal Civil Judge (Junior Division) court at Bheemunipatnam is conducting Auction of the below mentioned property on **10-09-2025 at 10:30 A.M** in the Honourable court premises. So the persons who are interested can participate in the Auction before the above mentioned Honourable court at Bheemunipatnam on the above mentioned date and time as per the terms and conditions of the Honourable court.

AUCTION SCHEDULE PROPERTY

Visakhapatnam District, Padmanabham Mandalam, Krishnapuram Village, residential slabbed house, in an extent of 100 sq yards, bearing No. 1N18/A with electricity service connection No. 628, bounded as follows:
EAST : Residential building of Sunkari Srinu.
SOUTH : Road.
WEST : Residential building belongs to Bugatha Pydanna.
NORTH : Road.
D.Hr Value : Rs. 6,00,000=00 Ps
Court Amin Value :Rs.10,00,000=00 Ps
J.Dr Value : Not given

POLISETTY VENKATESWARA RAO,
B.A. RAJU,
ADAPA SHARAD KUMAR,
Advocates, Bheemunipatnam
Cell :98496 95844, 99494 74775

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P. 29/ 2024 O.S. No. 386/2022

Between:
Mokara Simmappa ... Plaintiff/D.Hr
And:
Vankadara Tulasi Ram@ Tulasi ... Defendant/J.Dr

AUCTION NOTICE

In the above suit the Execution petition total amount is Rs. 1,94,633=00 Ps (Rupees One Lakh Ninety Four Thousand Six Hundred and Thirty Three Only) and the total amount has to be realized from the J.Dr and the J.Dr is having complete possession and enjoyment over the below mentioned Auction schedule property. The Honourable Principal Civil Judge (Junior Division) court at Bheemunipatnam is conducting Auction of the below mentioned property on **12-09-2025 at 10:30 A.M** in the Honourable court premises. So the persons who are interested can participate in the Auction before the above mentioned Honourable court at Bheemunipatnam on the above mentioned date and time as per the terms and conditions of the Honourable court.

AUCTION SCHEDULE PROPERTY

Visakhapatnam District, Padmanabham Mandalam, Krishnapuram Village, residential two roomed tiled house with varandahs and appurtenant vacant site in an extent of Ac 00-02 Cents, bearing D.No. 3-76, with electricity service connection No. 82, bounded as follows:
EAST : House of Bhole Appalanaidu
SOUTH : Rastha
WEST : House of Talada Appalaraju
NORTH : 3 feet lane and house of Bhole Appalanaidu
D.Hr Value : Rs. 4,00,000=00 Ps
Court Amin Value :Rs.8,00,000=00 Ps
J.Dr Value : Not given

POLISETTY VENKATESWARA RAO,
B.A. RAJU,
ADAPA SHARAD KUMAR,
Advocates, Bheemunipatnam
Cell :98496 95844, 99494 74775

ప్రజాశక్తి 3
శనివారం 23 ఆగస్టు 2025

వికలాంగ పింఛన్లకు ఎసరు!

- అనర్హత పేరుతో వచ్చే నెల నుంచే వేటుకు రంగం సిద్ధం?
- ఇప్పటికే పలువురు లబ్ధిదారులకు నోటీసులు
- వ్యతిరేకత రాకుండా పునఃపరిశీలనకు అవకాశం
- కొందరిని వృద్ధాప్య పెన్షన్లకు బదలాయింపు
- లబోదిబోమంటున్న బాధితులు, దరఖాస్తుకు పరుగులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : వికలాంగ పింఛన్లు వేటుకు రంగ సిద్ధమైంది. తాజా పరిణామాలు దీన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ఆరోగ్య, వికలాంగ పింఛను లబ్ధిదారులకు ఇటీవల సదరం శిబిరాల్లో వైకల్య నిర్ధారణకు ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించారు. వీరిలో 40 శాతం లోపు వైకల్యం నిర్ధారణైన వారందరికీ వచ్చే నెల నుంచే పింఛన్లు నిలుపుదల చేస్తామని నేరుగా లబ్ధిదారులకు నోటీసులు అందాయి దీంతో కొన్నాళ్లుగా పింఛను లబ్ధిపొందిన వారంత ఖంగుతిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
జివిఎంసి ఒకటోజోన్‌లోని నాలుగు వార్డులో చెవుడు, మూగ,మానసిక వికలాంగులు, వైకల్యం గలవారు తదితర కేటగిరీలకు చెంది ఇప్పటికే పింఛను పొందుతున్న 996 మందిలో 175 మందిని ఇటీవల నిర్ధారణ పరీక్షలో అనర్హులుగా గుర్తించారు .వారికి, పింఛను నిలుపుదలకు నోటీసులు జారీచేశారు.
అలాగే భీమిలి గ్రామీణ మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 691 మంది వికలాంగులు ఏళ్ల తరబడి పింఛన్లను పొందుతుండగా, వీరిలో 137 మందికి అనర్హులుగా పేర్కొంటూ తాజాగా నోటీసులు జారీచేశారు. వీరిలో 23 మందికి 40 శాతంలోపు వైకల్యం ఉండడంతో వికలాంగ పింఛనుకు అనర్హులుగా తేల్చినా, 60 ఏళ్ల పైబడి ఉండడంతో వృద్ధాప్య పింఛన్లకు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిసింది
అయితే ఒకేసారి పెద్దసంఖ్యలో పింఛన్లు తొలగించాల్సి వస్తుండడంతో లబ్ధిదారులు, ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా పునఃపరిశీలనకు అర్హతలతో దరఖాస్తు చేసుకోవాలని అవకాశమిచ్చారు. ఆయా దరఖాస్తులను పునఃపరిశీలించి, అర్హులైతే పునరుద్ధరిస్తామని ప్రభుత్వం, అధికారులు అంటున్నారు. ఇదేసమయంలో కొందరిని వృద్ధాప్య కేటగిరీలోకి మార్పు చేయడం విశేషం.

పింఛను తొలగిస్తే బతుకు కష్టమే



రూ 500 నుంచి పింఛను పొందుతున్నాను. రెండు నెలల క్రితం సదరం క్యాంపులో పరీక్షలు చేసి, 40 శాతం లోపు వికలాంగత్వం ఉన్నందున పింఛను నిలిపేస్తు న్నామని నోటీసి చ్చారు. రెండు కాళ్లు, రెండు చేతులు వంకం పోయాయి. తల్లిదండ్రులు, ఏదిక్కూ లేదు. పింఛను సొమ్ముతో బతుకుతున్నాను. ఇపుడు పింఛను తొలగిస్తే నాకు దిక్కులేదు

-మొయ్యి సన్యాసిరావు, దాకమర్రి భీమిలి మండలం

61శాతం నుంచి 38 శాతానికి...



ఎడమ చేయి, కుడి కాలు పనిచేయవు. 2011లో వైద్యుల నిర్ధారణ పరీక్షలో 61 శాతం వికలాంగత్వం సర్టిఫికెట్ ఇవ్వడంతో పింఛను ఇచ్చారు.. ఇటీవల సదరం క్యాంపులో 38 శాతానికి వైకల్యం తగ్గించడంతో పింఛను రద్దు నోటీసు ఇచ్చారు. ఇదెలా సాధ్యం, అన్యాయం.

– చెల్లపల్లి దుర్గాప్రసాద్
పెద నాగమయ్యపాలెం, భీమిలి మండలం

పింఛను కొనసాగించాలి



రూ.500 నాటి నుంచి పింఛను పొందుతున్నాను. కుడి కన్ను పూర్తిగా కనబడదు. ఇపుడు వైకల్య శాతం సరిపోదని పింఛను రద్దు నోటీసు ఇచ్చారు. చాలా బాధగా ఉంది. పింఛను కొనసాగించాలి.

– తిప్పాన అచ్యుతరావు
తాళ్ళ వలస, భీమిలి మండలం

బాధిత లబ్ధిదారుల గగ్గోలు

- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

ఆనందపురం : సదరం ధ్రువీకరణల్లో వైకల్యం 40 శాతం కంటే తక్కువ ఉండడంతో పింఛను అనర్హత, రద్దు నోటీసులు అందుకున్న బాధిత వికలాంగ లబ్ధిదారులు గగ్గోలు చెందుతున్నారు. పునఃపరిశీలన దరఖాస్తుకు అవకాశం ఇవ్వడంతో సహాయకుల సాయంతో కార్యాలయాల వద్దకు పరుగులెట్టి మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఏళ్ల తరబడి పింఛను లబ్ధిపొంది, ఆ డబ్బులనే జీవనాధారంగా అనేక మందికి ఉండగా, వారంతా ఇపుడు మానసిక వేదనకు గురౌతున్నారు. తిరగలేని స్థితిలో ఉన్నవారు, అంధులు, చెవిటి,మూగ, శారీరక వైకల్యం ఉన్నవారంతా వచ్చేనెల నుంచి పింఛను సాయం రాదని తెలియడంతో తల్లడిల్లిపోతున్నారు.
పుట్టుకతోనే చెవుడు, కంటి చూపు లేనిరామవరం పంచాయతీకి చెందిన ఎర్ర సరస్వతి కొన్నాళ్లుగా పింఛను పొందుతుండగా, ఇపుడు 40శాతం వికలాంగత్వం లేదని పేర్కొంటూ అనర్హురాలంటూ నోటీసు ఇచ్చారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ, మంచానికే పరిమితమైన కర్రి కనకరాజు పేరు కూడా తొలగింపు జాబితాలో ఉంది. రెండు చేతులు కోల్పోయి, పింఛను సొమ్ముతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్న కొమ్మూరు మల్లేశ్వరరావుకు కూడా అనర్హత నోటీసు అందింది. పుట్టుకతోనే అంగవైకల్యం, మందబుద్ధి, ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్న కోరాడ గణేషు పింఛన్ తొలగించడం మరీ దారుణమని పలువురు ఆరోపిస్తున్నారు.



ఎర్రా సత్యవతి | కోరాడ గణేష్ | కొమ్మూరి మల్లేశ్వరరావు | కర్రి కనకారావు
(పింఛను రద్దు నోటీసులు అందుకున్న వికలాంగ లబ్ధిదారులు)

ప్రారంభ దశలో కేన్సర్ గుర్తింపు లక్ష్యం

ఎన్‌సిడి 4.0 ప్రారంభోత్సవంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ జగదీశ్వరరావు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రారంభదశలో కేన్సర్ గుర్తించి, దాని నివారణ చర్యలు చేపట్టడమే రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌సిడి- 4.0 కార్యక్రమం లక్ష్యమని డిఎం హెచ్‌ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు శుక్రవారం కెజిహెచ్‌లో ఎన్‌సిడి- 4.0 కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం కింద 18 ఏళ్ళు పైబడిన మహిళలకు ఇంటింటికి వెళ్లి కేన్సర్ స్క్రీనింగ్ చేసి, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం ద్వారా నివారణ చర్యలు చేపట్టి ప్రాణాంతకం కాకుండా కాపాడడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం సూచనల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా అందరు వైద్యులకు స్క్రీనింగ్ పద్ధతులపై శిక్షణ కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో శు క్రవారం ఆంధ్ర మెడికల్ కళాశాలలో జిల్లా స్థాయి టిఒటి శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణతో వైద్యులు తమ స్థాయిలో మహిళలకు బ్రెస్ట్, సర్వికల్, ఒరల్ కాన్సర్లను సమర్థవంతంగా గుర్తించే నైపుణ్యాన్ని తెలుసుకుంటారన్నారు.
కార్యక్రమంలో ఎఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌ఒడి డాక్టర్ రాధాకుమారి, మెడికల్ ఆంకాలజీ హెచ్‌ఒడి డాక్టర్ శిల్ప, . శిల్పా, పిఒయు నోడల్ పర్సన్ డాక్టర్ సాయి సుష్మ, డాక్టర్ కిరణ్, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిక పాల్గొన్నారు.



ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ

మూడోరోజు కొనసాగిన 'వంటావార్పు'

ప్రజాశక్తి -పద్మనాభం : రైతుల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోకుండా, గ్రామసభ అనుమతులు లేకుండా బలవంతపు భూసేకరణ పై మండలంలోని కృష్ణాపురం రైతులు ఆందోళన కొనసాగి స్తున్నారు. శుక్రవారం మూడో రోజు భూసేకరణ స్థలంలో సిపిఎం ఆధ్వర్యంలో వంటావార్పు నిరసన చేపట్టారు. ఆందోళన విరమించి, టెంట్‌లను ఎత్తేయాలని రెవెన్యూ, పోలీసు అధికారులు హెచ్చరించినా, తమ సమస్య పరిష్కారమయ్యే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేసి కొనసాగిస్తున్నారు.
ఈ సందర్భంగా సిపిఎం భీమిలి జోన్ నేతలు ఆర్ఎస్ఎన్ మూర్తి, అప్పలనాయుడు, సూర్యనారాయణ మాట్లాడుతూ, భూసేకరణపై తమ అభ్యంతరాలను తహశీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టర్‌కు రాతపూర్వకంగా రైతులు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం సరికాదన్నారు . సిపిఎం భీమిలి జోన్‌కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు బాధిత రైతులకు బాసటగా నిలిచారు. ఇప్పటికైనా స్పందించకుంటే తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని బాధిత రైతులు, సిపిఎం నేతలు హెచ్చరిస్తున్నారు. కార్యక్రమంలో రైతులు అప్పలరాజు నారాయణరావు అప్పలనాయుడు, రాంబాబు, ఎం.వలసయ్య, ఎం. పైడయ్య, వై కృష్ణవేణి పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో వంటవార్పు ఆందోళనలో బాధిత రైతులు

నేరాలు ఘోరాలు

భర్త, కుమార్తెను హత్య చేసిన కేసులో

మహిళకు జీవిత ఖైదు

ప్రజాశక్తి-విజయనగరం కంటోన్మెంట్ : భర్త, కుమార్తెను హత్య చేసిన కేసులో మహిళకు జీవితఖైదు విధిస్తూ విజయనగరం ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి బి.అప్పలస్వామి తీర్పు వెల్లడించారు. నిందితురాలికి సహకరించిన మరో ఇద్దరికి ఏడు నెలల కఠిన కారాగారశిక్ష, రూ.500జరిమానా విధించారు. వివరాలివి.
భీమిలి మండలం నగరపాలెం గ్రామానికి చెందిన జి. వెంకట జ్యోతిర్మయికి రమేష్ అనే వ్యక్తితో వివాహంకాగా వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆనందపురం మండలం బొడ్డుపాలెంలో నివాసముండేవారు. భర్త గార రమేష్‌కు సీమెన్ ఉద్యోగం రావడంతో శిక్షణకు 2015లో చెన్నై వెళ్ళిపోగా, వెంకట జ్యోతిర్మయికి కాపుల దిబ్బవానిపాలెం గ్రామానికి చెందిన రాగాతి రాముతో పరిచయమేర్పడి, వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్త రమేష్ శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన తర్వాత కూడా అక్రమ వ్యవహారం కొనసాగడంతో భార్యను ప్రశ్నించగా, గొడవలు రేగాయి
2025 జులై 26న రమేష్ తన భార్య వెంకట జ్యోతిర్మయిని ఇదే విషయమై ప్రశ్నించగా, జ్యోతిర్మయి తన ప్రియుడు రాగాతి రాముకు ఫోను చేయగా, ఆయన వచ్చి తలుపు చెక్కతో రమేష్ తలపై కొట్టగా, అక్కడికక్కడే మృతి చెందాడు. రమేష్ మృతదేహాన్ని అర్ధరాత్రి సమయంలో రాగాతి రాము, జ్యోతిర్మయిలతోపాటు, చొక్క నరేష్, రాజుఅనే మరో ఇద్దరి సాయంతో భీమిలి బీచ్‌కు తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈ వ్యవహారాన్ని చూసిన జ్యోతిర్మయి రెండవ కుమార్తె ఆరేళ్ల సౌమ్యను విజయనగరం పూల్ బాగ్‌లో నిర్మానుష్యంగా ఉన్న ఒక బావిలో పడేసి, చంపేశారు. అందిన ఫిర్యాదుతో దీనిపై కేసు నమోదు చేసిన విజయనగరం రెండవ పట్టణ పోలీసులు, అప్పటి సిఐ అంబేద్కర్ ఆధ్వర్యంలో దర్యాప్తు అనంతరం ఛార్జిషీటు దాఖలు చేయగా, విచారించిన న్యాయమూర్తి ఈ మేరకు తీర్పుచెప్పారు. ప్రధాన నిందితుడు రాగాతి రాము విచారణ సమయంలో ప్రమాదంలో మృతి చెందగా, జ్యోతిర్మయికి జీవిత ఖైదు, మిగతా ఇద్దరు నిందితులకు చొక్కా నరేష్, పొడ రాజుకు ఏడేళ్ల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.కేసును వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటరు వి.రఘురాం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబులు టి.లక్ష్మి, సిఎంఎస్ ఎఎస్ఐ పి.మల్లేశ్వరరావులను ఎస్‌పి వకుల్ జిందాల్ అభినందించారు.

సముద్రంలో ఫైబర్ తెప్ప బోల్తా

మత్స్యకారుడు దుర్మరణం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బీచ్ లైట్ హౌస్ వెనుక సముద్రంలో ఫైబర్ తెప్పపై శుక్రవారం చేపల వేటకు వెళ్లి, తిరిగి వస్తుండగా, అలల తాకిడికి ప్రమాదవశాత్తూ ఫైబర్‌తెప్ప ఒక్కసారిగా సముద్రం లో బోల్తా పడిన ఘటనలో బోయివీధికి చెందిన మత్యకారుడు చింతపల్లి రాము (46) మృతి చెందాడు.స్థానికుల కథనం ప్రకారం..
బోయివీధికి చెందిన మృతుడు రాము అదే వీధికి చెందిన కొక్కిరి రమణ, వీర్రాజు, కదిరి అప్పల రాజు, జి రాజు ఫైబర్ తెప్పపై చేపల వేట కు వెళ్ళారు. వేట ముగించుకుని ఒడ్డుకు తిరిగి వస్తుండగా, అలల తాకిడికి ఒక్క సారిగా తెప్ప బోల్తా పడింది. ప్రమాదంలో రాముతోపాటు మిగిలిన వారు సముద్రంలో పడిపోయారు.సహచర మత్స్యకారులు రామును కాపాడే ప్రయత్నం చేశారు. వెంటనే ఒడ్డుకు చేర్చి సపర్యలు చేపట్టి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.వైద్యుల సలహా మేరకు 108 వాహనంలో కెజిహెచ్‌కు తరలించగా,. అప్పటికే రాము మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు. కాగా మృతునికి భార్య ధనలక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు.కుటుంబానికి జీవనాధార మైన రాముమరణంతో వారంతా కన్నీరు మున్నీరుగా విలపించారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి- ఆనందపురం: క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా వేములవలస హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో శుక్రవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్యాంప్ నిర్వహించారు. క్షయవ్యాధి లక్షణాలు నిర్మూలనకు జాగ్రత్తలు వివరించారు. 50 మంది వైద్యపరీక్షలు, 20 మందికి కఫం నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. శిబిరంలో సిహెచ్‌ఒ శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఇఒ శ్యామలరావు, హెచ్‌వి పార్వతమ్మ, మధురవాడ టీబీ యూనిట్ ల్యాబ్ సూపర్వైజర్ వీరబ్రహ్మం, సిహెచ్‌ఒ సూర్యకళ, సురేష్, ఇసాక్ పాల్గొన్నారు.

ఎపి మెడ్‌టెక్ జోన్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఎపి మెడిటెక్ జోన్ వద్ద శుక్రవారం ఉదయం ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెదగంట్యాడ మండలం నడుపూరు సమీపంలోని ఎపి మెడిటెక్ జోన్ వద్ద ఢిల్లీకి చెందిన ఓ ప్రైవేట్ వ్యాపార సంస్థ సిబ్బంది ఆందోళనకు దిగారు. కునాల్ గుప్తా అనే వ్యాపారవేత్త మెడిటెక్ జోన్లో అన్ని అనుమతులతో ఆడిటోరియం నిర్మించారు. అయితే ఆయన లోపలికి వెళ్ళటానికి సిబ్బందితో సహ ప్రయత్నించినప్పటికీ మెడిటెక్ జోన్ సిబ్బంది లోపలికి అనుమతించలేదు. దీంతో వారు ప్రవేశద్వారం వద్ద ఆందోళనకు దిగడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరి రెండు వైపుల నుంచి చర్చలు జరిపారు. తాను లోపలికి వెళ్లడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మెడిటెక్ జోన్స్ ఇబ్బంది తనను అడ్డుకోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కునాల్‌గుప్తా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

స్కేటింగ్‌లో 'కెఆర్ఎస్ఎ' క్రీడాకారుల సత్తా

ప్రజాశక్తి-మధురవాడ : మినీ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో కెఆర్ఎస్ఎ అకాడమి అండర్ రవి కుమార్ క్రీడాకారులు సత్తా చాటారు. ఈనెల 9 10 తేదీలలో నగరంలో వుడ పార్కు స్కేటింగ్ రింక్‌లో నిర్వహించిన పోటీల్లో కెఆర్ఎస్ఎ అకాడమీలో శిక్షణ పొందుతున్న 6 నుండి 8ఏళ్ల బాలికల విభాగంలో జెస్సికా రింక్-1,లో రజతం, రింక్ 3లోకాంస్యం, ,రింక్ 2లో శాన్వి సిల్వర్ మెడల్. బాలుర విభాగంలో చరణ్ జిత్ రింక్ 1లో రజతం, అలాగే 10 - 12ఏళ్ల బాలికల విభాగంలో కుసుమ రింక్ 1లో సిల్వర్, రింక్ 3లో బ్రాంజ్, 12-15 ఏళ్ల బాలికల విభాగంలో వైష్ణవి రింక్ 2లో, మాస్ రేస్‌లో సిల్వర్ మెడల్స్, సేవిత హర్షిణి మాస్ రేస్‌లో బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరేకాక ఇషాంత్, రేహిత,అర్జున్, చేతన్ యాషిక, హన్విక స్కేటింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలను అందుకున్నారని కోచ్ వి.రవికుమార్ తెలిపారు.

ఉపశమన సంరక్షణపై శిక్షణ

ప్రజాశక్తి-మధురవాడ: తీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రత్యేకమైన వైద్య సంరక్షణను ముఖ్యంగా శారీరక, మానసిక, సామాజిక ఒత్తిడులను దూరం చేసే విధంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులకు పాలియేటివ్ కేర్ (ఉపశమన సంరక్షణ)పై రెండు రోజుల శిక్షణను శుక్రవారం జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఆధునిక వైద్య విధానంలో పాలియేటివ్ కేర్ ప్రాధాన్యతను వివరించారు. జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేషన్ బాలు, శిక్షణ కార్యక్రమ కోఆర్డినేటర్ టి.మాలతి పాల్గొని ఉపశమన సంరక్షణపై పలు అంశాలు వివరించారు. కార్యక్రమంలో హోమీబాబా కేన్సర్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విద్య విశ్వనాథ్, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ వి.పావని, గాయత్రి విద్యా పరిషత్ సైక్రియాట్రి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రావణి, గీతం నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.ఉషా పాల్గొని పాలివేటివ్ కేర్‌పై అవగాహన కల్పించారు. మెడికల్ అండ్ సర్జికల్ నర్సింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణనిచ్చారు.

బంగారు కుటుంబాలతో పరిచయం

ప్రజాశక్తి -తగరపువలస : పబ్లిక్ ప్రైవేట్ అండ్ పీపుల్ పార్టనర్ షిప్ (పి 4) కింద ఎంపికైన బంగారు కుటుంబాలతో మార్గదర్శుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం చిప్పాడ దివీస్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆర్‌డిఒ సంగీత్ మాథుర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ సంగీత్ మాథుర్ మాట్లాడుతూ, బంగారు కుటుంబాలకు బాసటగా నిలవడం ,పి 4 ముఖ్యోద్దేశమని, మార్గదర్శిగా ముందుకు వచ్చిన దివీస్ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పైలా రామారావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నగేష్, ఎంఇఒ శివరాణి, సిడిపిఒ శ్రీదేవి, దివీస్ జిఎం వై ఎస్ కోటేశ్వరరావు, సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎ శ్రీనివాస్, కె నరసింహ, పి శేఖర్ బాబు పాల్గొన్నారు.

హైస్కూల్‌ను సందర్శించిన ఆర్‌డిఒ

చిప్పాడ జెడ్‌పి హైస్కూల్ ను భీమిలి ఆర్‌డిఒ సంగీత్ మాథుర్ సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టీలు, పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు.. భోజన పదార్థాలను రుచి చూశారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు ఎంఇఒలు శివరాణి, డి.శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎస్.విజయ కుమార్ పాల్గొన్నారు.

దేవుడి పేరిట దందాకు సిద్ధం!

- గాజువాకలో భక్తి ముసుగులో వ్యాపారం
- ప్రతిదానికీ ఓ రేటు పెట్టి యథేచ్ఛగా వసూళ్లు
- ఏటా ఇదే తంతు
- చోద్యం చూస్తున్న పోలీసులు, అధికారులు



లంక గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాకలో దేవుడి పేరుతో భారీ ఎత్తున వసూళ్లు చేపట్టే వ్యాపారానికి సిద్ధమౌతున్నారు. ఏటా మాదిరిగానే భారీ వినాయకుని విగ్రహం ఏర్పాటుచేసి, ప్రజల భక్తి విశ్వాసాలు పెట్టుబడిగా దందాకు తెరదీస్తున్నారు. తొలిరోజుల్లో సజావుగా సాగిన గణపతి ఉత్సవాలు, ఇపుడు పెద్ద వ్యాపారాలకు నెలవుగా మారుతున్నాయని ఆరోపణలు న్నాయి. భగవంతుని పేరిట బాహాటంగా ఇంత దందా జరుగుతున్నా, ప్రకటనలకే పరిమితమైన పోలీసులు, అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. లాభసాటిగా దేవుడి పేరిట వ్యాపారం సాగుతుండడంతో ఒకపుడు నవరాత్రికే పరిమితమైన ఉత్సవాలు, ఇపుడు నెల తరబడి సాగిస్తూ కాసులను కూడేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఖైరతాబాద్ గణేషుని తర్వాత అంతటి భారీస్థాయిలో విగ్రహాన్ని నెలకొల్పి, గణనాథుని ఉత్సవాలు గాజువాక లంకా గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహిస్తుంటారు. తొలిరోజుల్లో ఆధ్యాత్మిక కార్యక్రమంగా సాగిన ఈ వేడుక, ఇపుడు వ్యాపారమైపోయింది. దర్శనానికి శ్లాబుల వారీగా రేట్లు, పార్కింగు, స్టాల్స్, ప్రచారం బోర్డులు ఏర్పాటు, ఇలా ఇక్కడ ఇతరత్రా ఏ పనిచేసినా ప్రతిదానికి ఒక రేటు పెట్టి భగవంతునితో వ్యాపారం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు, భద్రతా చర్యలు లేకపోయినా, వేలాది మందిని భక్తి పేరుతో సమీకరించే ఈ తంతుకు అధికారులు ఎలా అనుమతులిస్తున్నారో అంతుపట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఏదీ ఆచారం, సాంప్రదాయబద్ధంగా జరగకపోయినా, జనం భక్తి పారవశ్యంలో తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇటీవల నగరంలో అయోధ్య రామాలయం పేరిట ఇదేమాదిరి తంతు జరిగితే ఆలస్యంగానైనా పోలీసులు మేల్కొని,నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ ఆదేశాలతో అక్రమదందాకు అడ్డుకట్ట వేయగలిగారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇక్కడ ఏటా ఒకేమాదిరి తంతు సాగుతున్నా పోలీసులు ఎందుకు ఉపేక్షిస్తున్నారో అంతుపట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదో జరగరాని నష్టం జరగకముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి పేరుతో సాగుతున్న వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



సినర్జీస్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎల్లాజీరావు

ప్రజాశక్తి- గాజువాక: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చని సినర్జీస్ కాస్టింగ్స్ లిమిటెడ్ భద్రతాధికారి ఎల్లాజీరావు అన్నారు. శుక్రవారం సినర్జీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా కూర్మన్నపాలెం నుంచి దువ్వాడ వెళ్లే ప్రధాన రహదారిలో వాహనదారులు, పాదచారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్లాజీరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదంలో ఎక్కువశాతం ద్విచక్రవాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని, అందులోనూ యువత ఉండడం బాధాకరమన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగంగా, మద్యం మత్తులో వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు కారణమౌతున్నాయన్నారు. కారు నడిపేటప్పుడు విధిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. బాధ్యతగల పౌరులుగా అందరూ రహదారి భద్రతా నియమాలను పాటించి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సినర్జీస్ కంపెనీ ఆవరణలో ఉద్యోగులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొడక్షన్ డిప్యూటీ మేనేజర్లు సత్యశ్రీనివాస్, వి.శ్రీనివాస్, భద్రతాధికారి కనక మహాలక్ష్మి, ఉద్యోగులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- ఆనందపురం : ఆంధ్రా యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో బీపీ కల్లాలు రోడ్డులోని గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతో మరోసారి తమ సత్తాచాటారు. 9.3, 9.2, 9.1 గ్రేడ్ పాయింట్లతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రధానాచార్యులు దుక్క అప్పలరాజు వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బెల్లాన రామకృష్ణ, అధ్యాపకులు బంటుపల్లి శంకర్ సత్యనారాయణ, టి. పద్మ, డి. రాజేశ్వరి, ఎస్. భారతి, కె. సోమేశ్వర్, సిహెచ్. నరహరి, బి.సునీత, జి.లక్ష్మణ్, ఎస్. ప్రియాంక, గౌరీ దుర్గ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నీట్ పీజీ ఫలితాల్లో యోగితకు జాతీయ స్థాయిలో 696వ ర్యాంక్



యోగితకు స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి- మాధవధార : నీట్ పీజీ -2025 ఫలితాల్లో మాధవధారకు చెందిన పూజారి యోగిత జాతీయ స్థాయిలో 696వ ర్యాంక్ కైవసం చేసుకుంది. మంగళగిరి ఎయిమ్స్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. యోగిత తండ్రి పూజారి పోలినాయుడు కాంట్రాక్టర్ కాగా, తల్లి విజయ గృహిణి. యోగిత జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. పీజీలో జనరల్ సర్జన్ విభాగంలో చేరాలనుకుంటున్నట్లు యోగిత తెలిపారు. యోగిత విశాఖలో సెయింట్ జోసెఫ్ బాలికోన్నత పాఠశాలలో టెన్త్, చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేసింది.

వార్డు సమస్యలపై వినతి

ప్రజాశక్తి- కొమ్మాది : ఐదవ వార్డులోని దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ మొల్లి హేమలత జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ కేతన్ గార్గ్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. మారికవలస హైవే నుంచి ఐటి సెజ్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్, కొండవాలు ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు మంజూరు, మారికవలస ప్రధాన రహదారి విస్తరణ, పునర్నిర్మాణం, బోరవానిపాలెంలో అంతర్గత రహదారులు, సాయిరాం కాలనీ,శివశక్తినగర్ కొండవాలు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు, మెట్లు ఏర్పాటు, పార్కులు, శ్మశాన వాటికలు ఆక్రమణకు గురికాకుండా అభివృద్ధి చేయాలని, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. టిడిపి నేత మొల్లి లక్ష్మణరావు ఉన్నారు.

అంతర్జాతీయ క్రీడా హబ్‌గా విశాఖ

జోనల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గంటా, శాప్ ఛైర్మన్ రవికుమార్



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న గంటా, శాప్ ఛైర్మన్ రవికుమార్

ప్రజాశక్తి-మధురవాడ : అంతర్జాతీయ క్రీడాహబ్‌గా విశాఖను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శాప్ ఛైర్మన్ ఎ. రవి నాయుడు అన్నారు. ఏపిని క్రీడలతోపాటు అన్ని రంగాల్లోనెంబర్‌వన్‌గా నిలపడమే లక్ష్యమన్నారు. 29న 'నేషనల్ స్పోర్ట్స్ డే' సందర్భంగా శుక్రవారం కొమ్మాది ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జోనల్ స్థాయి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి, బెలూన్స్ ఎగురవేసి ప్రారంభించారు. విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, పాడేరు, విశాఖ, మన్యం జిల్లాల నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేగంటా మాట్లాడుతూ గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కొమ్మాదిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు శ్రీకారం చుట్టారన్నారు. వికలాంగులకు దేశంలో రెండు స్టేడియంలు మంజూరు చేయగా, దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్‌కు ఒకటి కేటాయించారని, కొమ్మాదిలో 22 ఎకరాల్లో రూ.200 కోట్లతో దీన్ని నిర్మిస్తామన్నారు. ప్రత్యేక క్రీడా పాలసీతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు ప్రభుత్వ స్థలం, ఉన్నత ఉద్యోగం, నగదు ప్రోత్సాహకం ఇస్తున్నామన్నారు.. క్రీడా ప్రాంగణాల అభివృద్ధి.. క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవడానికి సంస్థల సిఎస్ఆర్‌నిధులు, దాతల సాయాన్ని తీసుకోవాలన్నారు. శాప్ ఛైర్మన్ ఎ. రవి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ ఇస్తున్నా మని, ప్రస్తుత మెగా డిఎస్‌సిలో 427 పోస్టులు కేటాయించామన్నారు ఈనెల 29న విశాఖలో నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని, తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలవిజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరావు, శాప్ డైరెక్టర్లు బుచ్చిరాజు, జగదీశ్వరి, యువ నాయకుడు గంటా రవితేజ, పాల్గొన్నారు.

ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలకు సత్కారం

ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, అర్జున అవార్డు గ్రహీతలు నీలంశెట్టి లక్ష్మి, ఎంవీ మాణిక్యాలరావు, ఎస్.జయరాం సహ విశాఖకుచెందిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పూజారి శైలజ, కనకదుర్గ, పుణ్యవతి, హరి కమల్, కంచర్ల సూర్యనారాయణ, ప్రతాప్ కుమార్, సాయి సంహిత, వి. దేవుళ్లును గంటా శ్రీనివాసరావు, రవి నాయుడు సన్మానించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల నైపుణ్యాలను తిలకించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

ఎగుమతి, దిగుమతి వాహనాలను అనుమతించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలోకి ఎగుమతి, దిగుమతి వాహనాలను అనుమతించాలని, ఇందుకు వ్యతిరేకంగా పోలీస్ అధికారులు తీసుకున్న ఆకస్మిక నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ముఠా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. ముఠా కార్మిక సంఘం, పార్సెల్, తోపుడు బండ్ల కార్మికుల సమావేశం శుక్రవారం అనకాపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్రంలో వ్యాపార కార్యకలాపాలు జరపడానికి వివిధ ప్రాంతాల నుంచి సరుకులు ప్రతిరోజూ వస్తున్నాయని, అయితే ట్రాఫిక్ అంతరాయం పేరుతో ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల మధ్య సరుకుల వాహనాలు పట్టణ పరిధిలో అనుమతిని లేదని పోలీసులు చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అనకాపల్లి పట్టణానికి ప్రతి రోజూ సుమారు 40 గ్రామాల నుండి 2000 మందికి పైగా ముఠా, కళాసీలు, పార్శిల్, తోపుడు బళ్ళ కార్మికులుగా సరుకుల ఎగుమతి, దిగుమతులు పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. పోలీసుల నిర్ణయం వల్ల వారంతా ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పోలీసులు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ తేలయ్యబాబు, భీశెట్టి అప్పారావు, కాపుశెట్టి అప్పారావు, తిర్రె సురేష్, బోడి రాజు, కనకల అప్పలరాజు, మజ్జి శంకర్రావు, గైపూరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ముఠా, పార్శిల్, తోపుడు బండ్ల కార్మికులు


రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే భూములను పరిశీలిస్తున్న నేతలు

రింగ్ రోడ్డుతో రైతులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని అప్పన్నపాలెం, చౌడపల్లి గ్రామాల మధ్య రింగ్ రోడ్డు ఏర్పాటు వల్ల రైతులకు నష్టం వాటిల్లనుందని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అన్నారు. కొత్తగా ప్రతిపాదించిన అప్పన్నపాలెం చౌడపల్లి గ్రామాల మధ్యన నిర్మించే రింగ్ రోడ్డు భూములను, గృహాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిరాయితీ భూములు, నూతనంగా నిర్మించుకున్న పక్కా గృహాలు రింగ్ రోడ్డు నిర్మాణంతో పోతున్నాయని, అందువల్ల బంజర భూమి మీదగా రోడ్డు వేయాలని కోరారు. 50 అడుగుల వెడల్పుకు మించి జిరాయితీ భూమిలో రోడ్డు వేయరాదని, నిర్వాసిత రైతులకు, గృహస్తులకు చెక్కు రూపంలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కే సోమునాయుడు, డి గోవిందు, ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులతో హాని

ప్రజాశక్తి-అనకాపల్లి : రసాయనిక ఎరువుల వినియోగం వల్ల నేల సారవంతం తగ్గుతుందని ఏపీసీఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ సిహెచ్ లచ్చన్న పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన రైతుల కోసం నాలుగు రోజుల ప్రకృతి వ్యవసాయం శిక్షణా కార్యక్రమం బయో రిసోర్స్ సెంటర్‌లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ శిక్షణలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, కషాయాల తయారీ, వినియోగం, పంటల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్.లచ్చన్న, రీజినల్ టెక్నికల్ లీడ్ కె.ప్రకాశ్, ఎస్పీఎంయూ ప్రతినిధి జానకి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో సహజ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహనతో, శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి-అనకాపల్లి, ఆరిలోవ : ఎపి స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు విశాఖపట్నం కైలాసగిరి పోలీస్ పెరేడ్ మైదానంలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన్‌రావు పర్యవేక్షణలో శుక్రవారం జరిగింది. మొత్తం 659 మంది అభ్యర్థులు వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 627 మంది హాజరయ్యారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, టాయిలెట్ వంటి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి పి.నాగేశ్వరరావు, సోషల్ మీడియా సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటరావు, ఆర్ఐలు మన్మధరావు, రామకృష్ణారావు, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్.తిలక్ బాబు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, డిపిఓ సిబ్బంది,పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై యూరియా పంపిణీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మొగలిపురం, మల్లునాయుడుపాలెం గ్రామాల్లో రైతులకు సబ్సిడీపై యూరియా, డిఏపిని ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీపై ప్రభుత్వం అందించే ఎరువులను తగిన మోతాదులో సరైన సమయంలో అందించాలని కోరారు. కార్యక్రమంలో సబ్బవరం పిఏసిఎస్ చైర్మన్ గండి దేముడుబాబు, ఎంపీటీసీ తమరాన సన్యాసమ్మ, అంగటి నానాజీ, బైలపూడి రాంబాబు, గండి సత్యం, మేడపాటి రాము, సిరపరపు రాంబాబు, రాళ్లపల్లి బండియ్య, వెన్నెల శంకర్, బైలపూడి పోతునాయుడు, దొడ్డి రాంబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సత్యరావు, రైతులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో అనకాపల్లి విద్యార్థికి సిల్వర్ మెడల్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలేనికి చెందిన కొణతాల మోనాలి రాష్ట్రస్థాయి 32వ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ అండర్-20 కేటగిరీ 4.400 మీటర్స్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఇటీవల చీరాలలో వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ పోటీల్లో మోనాలి ప్రతిభ చూపింది. మోనాలి దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఈ మేరకు కళాశాలలో శుక్రవారం మోనాలీని కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ వి.మధుసూదనరావు, పీడీలు సీహెచ్.రాంబాబు, జె.ప్రశాంత్, పీఎస్పీ రమణ పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎఇ కార్యక్రమానికి స్పందన

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఏఈ కార్యక్రమానికి వినియోగదారుల నుంచి మంచి స్పందన లభించింది. సెక్షన్ పరిధిలో ఉన్న పలు గ్రామాల నుంచి అనేక ఫోన్ కాల్స్ రావడం దానికి సిబ్బంది స్పందించి ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనిపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలను అందించవచ్చని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల లైన్మెన్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు నీటి తీరువా చెల్లించాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : రైతులు నెల రోజుల్లోపు నీటి తీరువా పన్ను చెల్లించాలని బుచ్చయ్యపేట తహశీల్దార్ ఎం.లక్ష్మి విజ్ఞప్తి చేశారు. మండలంలోని పెదపూడి, తురకలపూడి, చిన్నప్పన్న పాలెం, ఆర్.భీమవరం, పోలేపల్లి, పెదపూడి అగ్రహారం, మంగళాపురం, గంటికొర్లం, విజయరామరాజుపేట, వడ్డాది రైతులు నీటి తీరువా చెల్లించాల్సి ఉందన్నారు. అత్యధికంగా వడ్డాది రూ.14 లక్షలు, విజయరామరాజుపేట రూ.11లక్షలు, గంటికొర్లం రూ.3 లక్షలు, తురకలపూడి రూ.3 లక్షలు చెల్లించాల్సి ఉందని చెప్పారు.


ప్రొఫెసర్ రణబీర్ సింగ్‌ను సత్కరించిన దృశ్యం

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-సబ్బవరం : న్యాయ విద్యార్థులు సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నల్సార్, ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీల మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ రణబీర్ సింగ్ అన్నారు. స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలోని ఎల్ఎల్ఎం, ఎల్ఎల్‌బి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ రణబీర్ సింగ్ మాట్లాడుతూ న్యాయ విద్యను ఎంచుకున్న వాళ్ళు ఎంతో మెలకువతో తన చదువును కొనసాగించాలన్నారు. గతంలో న్యాయవిద్యను వేరే అవకాశాలు లేక ఎంచుకునేవారని, కాని ప్రస్తుత పరిస్థితుల్లో ఇష్టంగా ఎంచుకొని చేరుతున్నారని, అందువల్ల భవిష్యత్తు మీద ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పుడు కష్టపడి ఉన్నత స్థాయికి చేరినప్పుడే మీరు చదువుకున్న విశ్వవిద్యాలయానికి పేరు వస్తుందని తెలిపారు. వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయ విద్య, దానిలోని ఉపాధి అవకాశాల గురించి ప్రతి వారం అనేక మంది నిపుణుల ద్వారా ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వరి పంటలో ముందస్తుగా సస్యరక్షణ పద్ధతులు పాటించాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి భవాని అన్నారు. మండలంలోని హరిపాలెం, అందలాపల్లి గ్రామాలలో శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు పర్యటించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి భవాని, ఎలమంచిలి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబిజిఎస్.కుమారి, బీసీటీ-కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్, వ్యవసాయ అధికారి శంకర గోవింద్‌లతో కూడిన బృందం ప్రస్తుత వరి పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు పరశురాం, వెంకట రమణ, గ్రామ వ్యవసాయ సహాయకులు నీరజ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో పలు జూనియర్ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమవతి పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించి జిల్లా అధికారుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఉద్యోగులు, సిఎస్ఓ, స్పందన, ప్రశాంతి, ఐసిటిసి కౌన్సిలర్స్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-కశింకోట : పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని అసిస్టెంట్ అకాడిమిక్ మోనటరింగ్ ఆఫీసర్ కృష్ణవేణి ఆదేశించారు. మండలంలోని తేగాడ మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్త తిలికం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో సమావేశమైన కృష్ణవేణి

ఆర్థిక సాక్షరత, సామాజిక భద్రతా పథకాలపై అవగాహన

ప్రజాశక్తి- సబ్బవరం : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు ఆర్థిక సాక్షరత, సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం సబ్బవరం సమీపంలోని గొట్టివాడ బిఎస్ఎన్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగింది. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి సామాజిక భద్రతా పథకాల ప్రాధాన్యతను వివరించారు. ప్రజలు ఈ పథకాల ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ భద్రత పొందవచ్చని అధికారులు సూచించారు. అదనంగా, నిష్క్రియ ఖాతాలు, చెవిటి ఖాతాలు, రి -కెవైసిపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై ప్రత్యేక సెషన్లో సబ్బవరం మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ దివ్య తెలియజేశారు. ప్రజలు ఫ్రాడ్ కాల్స్, నకిలీ లింకులు, ఓటిపి మోసాలు వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బ్యాంక్ ఖాతాదారులతో నిర్వహించిన కస్టమర్ మీట్లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళీకృష్ణ పాల్గొని, కస్టమర్ సంబంధాల పట్ల సంస్థ నిబద్ధతను మరింతగా ప్రతిబింబించారు. ప్రస్తుత మాజీ సిబ్బందితో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో వారితో నేరుగా సంభాషించి వారి సూచనలు అభిప్రాయాలను సంగ్రహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఎవి.రమణమూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ, రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ చందన్ కుమార్ దాస్, సబ్బవరం బ్రాంచ్ మేనేజర్ ఏ.రమేష్ పాల్గొన్నారు.



సామాజిక భద్రతా పథకాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు తదితరులు

వినాయక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం స్వయంభు గణపతి నవరాత్రి ఉత్సవాల వాల్ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్.రాజు ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంభు క్షేత్రమైన చోడవరం విగ్నేశ్వర స్వామి ఆలయానికి ఎంతో పురాతన చరిత్ర ఉందన్నారు. రెండవ కాణిపాకంగా వెలుగొద్దుతున్న ఈ క్షేత్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ జి వెంకట సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి సాంబ, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రం శెట్టి చిన్న, సకురు కోటేశ్వరరావు, చేకూరి శ్రీరామ్మూర్తి రాజు, గూనూరు సురేష్, వార్డు సభ్యులు నేమాలహరి పాల్గొన్నారు.

పశు వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఆరిపాక పశు వైద్య శాలను, బంగారమ్మపాలెం రైతు సేవా కేంద్రాన్ని సబ్బవరం ఏరియా పశు వైద్యశాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పశు వైద్య శాల పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగుతున్న క్రెడిట్ నీడ్ అసెస్మెంట్ సర్వే, పాడి రైతులకు అందుతున్న లింగ నిర్ధారిత వీర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ స్వర్ణలత, పశు సంవర్ధక సహాయకులు అరుణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద జంక్షన్ల పరిశీలన


ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారణకు కశింకోట, బయ్యవరం, తాళ్ళ పాలెం జంక్షన్ వంటి ప్రమాదాల జంక్షన్లను శుక్రవారం అనకాపల్లి డిఎస్పి ఎం.శ్రావణి పరిశీలించారు. కశింకోట, బయ్యవరం, తాళ్ళ పాలెం జంక్షన్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాల క్రమబద్ధీకరణ, ముఖ్య కూడలిలో తీసుకోవాల్సిన జాగ్రతలను సూచించారు. కార్యక్రమంలో సీఐ అల్లు స్వామి నాయడు, ఎన్‌హెచ్ఏఐ రాజమండ్రి మేనేజర్ నవీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

26న ఎరువుల కొరతపై నిరసన

ప్రజాశక్తి-మునగపాక : ఎరువుల కొరతపై ఈనెల 26వ తేదీన తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానికంగా ఉన్న తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు సరిపడా అందుబాటులో ఉంచలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 26న నిరసన కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైకాపా మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, నాయకులు బొడ్డేడ శ్రీనివాసరావు, కోనపల్లి రామ్మోహన్‌రావు, కాండ్రేగుల జగన్, మద్దాల వీరు నాయుడు, సుందరపు నీలకంఠ స్వామి, ఆడారి కాశి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దొడ్డి అప్పారావు, ఆప్తమాలజిస్ట్ కే.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేస్తున్న దృశ్యం

ఎరువుల నిల్వలపై మెరుపు దాడులు చేయాలి

కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎరువుల నిల్వలపై జాయింట్ టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. ఖరీఫ్ 2025 ఎరువుల లభ్యతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు తదితరులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాటాడుతూ మండల స్థాయిలో మల్టీ డిస్ప్లినరీ టీంకు సంబంధించి ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్‌హెచ్ఓ, మండల స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారితో ఏర్పాటు చేసి ఎంపిక చేసిన ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. ఎరువులు షాపు ఒక వీఆర్ఏను నియమించి ఎరువుల అమ్మకం, అమ్మకపు ధరను పర్యవేక్షించాలన్నారు. ఆర్ఎస్‌కె పరిధిలో ఉన్న వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణానికి తగినంత యూరియా లభ్యత వివరాలు, అవసరత ప్రతిదినం ఎనిమిది గంటలకు మల్టీ డిస్ప్లినరీ టీం కు తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ అధికారి కార్యాలయం కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8331056471, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా కోపరేటివ్ అధికారి, మార్క్ఫెడ్ మేనేజర్ జిల్లాలో యూరియా కేటాయింపులపై సమన్వయం చేసుకొని సొసైటీలు, ఆర్ఎస్కేలకు సరఫరా చేయాలని ఆదేశించారు.

నూకాంబికను దర్శించుకున్న కలెక్టర్

స్థానిక నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కలెక్టర్ విజయకృష్ణన్ శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భంగా బాలాలయంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో మహిళలతో కలిసి సామూహికంగా కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : కల్లుగీత వృత్తి చేసే కార్మికులకు విడిపోయిన జిల్లాల పేరుతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రా దేముడు, సహాయ కార్యదర్శి బత్తిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్మిక కర్షక నిలయంలో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలపై ఈ నెల 30న జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తామని తెలిపారు. నీరా కేఫ్‌లు అన్ని జిల్లా కేంద్రాల్లో పెట్టాలని, బెల్ట్ షాపులు తొలగించేందుకు విఆర్ఓ, సచివాలయం పోలీసులతో గ్రామ కమిటీలు వేయాలని, కేరళ రాష్ట్రంలో వలె గీత కార్మికులకు రక్షణ కల్పించాలని, ఉపాధికి గ్యారెంటీ ఇవ్వాలని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. వృత్తిలో మరణించిన వారి కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు 1 లక్ష చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్టు షాపులు వల్ల ఉపాధి కోల్పోయిన కల్లుగీత కార్మికులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా ఈశ్వరరావు, గండిబోయిన రాము, జుత్తిక రాము, కొలుసు మహాలక్ష్మి నాయుడు, టేకుబూడి నాగేశ్వరరావు, కండిపిల్లి చిన అప్పారావు, పాలికి శ్రీనువాసరావు, కోలుసు శివ, పెంటబోయిన నర్సింగరావు, అనుసూరి నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నేత దేముడు

జగనన్న కాలనీలో తాగునీటి ఇబ్బందులు

ట్యాంకుకు నిధులు మంజూరైనా స్థల సమస్యతో జరగని నిర్మాణం



పాములవాక జగనన్న కాలనీ

ప్రజాశక్తి-కోటవురట్ల

మండలంలో పాములవాక గ్రామంలో గత ప్రభుత్వంలో నిర్మించిన జగనన్న కాలనీలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. శాశ్వత తాగునీటి ట్యాంకు నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. జిల్లా పరిషత్ పాఠశాల వెనుక భాగంలో కాలనీ వద్ద ట్యాంక్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో విద్యుత్తు శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ట్యాంకు నిర్మాణానికి స్థలం లేకుండా పోయింది. కాలనీలో మౌలిక వసతులు చేపట్టాలని వైసీపీ మండల అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు పలుమార్లు తహశీల్దారు, తిరుమల బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా మండల స్థాయి అధికారులకు విన్నవించారు. కనీసం తాగునీరైన అందించాలని కోరారు. కాలనీలో లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలు రెండు మూడు వరకు ఖాళీగా ఉన్నాయని అధికారులు ఆ స్థలాన్ని ట్యాంక్ నిర్మాణం కోసం కేటాయించాలని కోరినా స్పందించడం లేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. కాలనీ వద్ద ట్యాంక్ నిర్మాణానికి జల్ జీవన మిషన్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్యాంకు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని స్థానిక నాయకులతో పాటు కాలనీవాసులు కోరుకుంటున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఎంపీలు అడ్డుకోవాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలు రాష్ట్రంలోని ఎంపీలు అడ్డుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి ఎర్రా దేముడు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా రక్షించుకుంటామని ఎన్నికల ముందు హామీలు గుప్పించిన కూటమి నేతలు, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ వేగవంతం చేస్తుంటే మాట్లాడకపోవడం దారుణమన్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనుల కోసం మాట్లాడకుండా, నక్కపల్లి వద్ద ఆర్సెలాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సొంతగనుల కోసం రాష్ట్ర ఎంపీలు అందరూ కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని అభ్యర్థించడం విచిత్రంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు.

ఎన్‌టిఆర్ కాలనీలో మౌలిక వసతులు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామ శివారు ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ కాలనీలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలతో వాటర్ ట్యాంక్, రెండు బోర్లు, ఒక హ్యాండ్ బోర్ వెల్, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఎంపిటిసి శీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గి నాయుడు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-కె.కోటపాడు : విద్యుత్ లైన్‌లు మరమ్మతుల కారణంగా శనివారం కలిగట్ల 11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని గ్రామాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు స్థానిక విద్యుత్‌శాఖ ఎఇ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల మండలంలోని రొంగలి నాయుడుపాలెం, పైడంపేట, పాచిల వానిపాలెం, మురుగుపాలెం, బంటువారి కల్లాలు తదితర గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముమ్మరంగా వరి నాట్లు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. వడ్డాది, చిన్నప్పన్నపాలెం, పోలేపల్లి, దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి, రాజాం తదితర గ్రామాల్లో రైతులు ట్రాక్టర్లతో దమ్ములు దున్ని నాట్లు వేస్తున్నారు. కొంత మంది ఎద్దులతో దమ్ము చేస్తున్నారు.

ఎరువుల సరఫరాలో విఫలం

ప్రజాశక్తి-చోడవరం : ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి కావాల్సిన యూరియా, డిఎపి, పొటాష్ మొదలైన ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు ఆరోపించారు. వరి పంటకు రైతులు అధికంగా వినియోగిస్తున్న యూరియాను స్థానిక రైతు సేవా కేంద్రాలు, పిఎసిఎస్‌ల్లో తగినంతగా అందుబాటులో లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇదే అదునుగా ప్రైవేట్ వ్యాపారులు, డీలర్లు బ్లాక్ మార్కెట్లో రూ.267 యూరియా బస్తాను రూ.350 నుండి రూ.500 విక్రయించి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.

కొండ చుట్టూ గ్రామాలకు బస్సులు తిప్పరూ..

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలంలో కొండ చుట్టూ ఉన్న బయ్యవరం, తేగాడ, గంటవానిపాలెం, పేరింటాలపాలెం, జోగారావుపేట, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, ఎయస్.పేట, సోమవరం, అచ్చర్ల, జి.సింగవరం, గవినిపేట, కొత్త అచ్చర్ల, మోసయ్యపేట, గోకివానిపాలెం, అడ్డాము, రెడ్డివానిపాలెం, చెరకాము తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం అనకాపల్లి నుండి బయ్యవరం, పేరింటాలపాలెం మీదుగా తాళ్లపాలెం వరకు ఆర్టీసీ బస్సు నడిచేందని, తరువాత దానిని తీసి వేశారని, దీంతో ఈ గ్రామాల ప్రజలు జాతీయ రహదారికిగాని, నర్సీపట్నం రోడ్డులోకి గాని వచ్చి బస్సులు ఎక్కవలసి ఉందని చెబుతున్నారు. స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల మహిళలు కోరుతున్నారు.

బ్రిటీష్ సమాధుల స్థలంలో ఆక్రమణలు తొలగించకుంటే...

కోర్టు ధిక్కరణ కేసు వేస్తాం

-ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: బ్రిటిష్ సమాధులు ఉన్న స్థలంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణం కూల్చక పోతే కోర్టు ధిక్కరణ కేసు వేయడం జరుగుతుందని, తక్షణమే కోర్టు తీర్పు అమలు చేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ.అజశర్మ హెచ్చరించారు. సమాధుల స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అజశర్మ స్థానిక మీడియాతో మాట్లాడుతూ, చారిత్రాత్మక అల్లూరి సీతారామరాజు పోరాటానికి స్మృతిగా ఉన్న బ్రిటిష్ సమాధుల స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే నర్సీపట్నం రెవిన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోకోక పోవడం విచారకరమన్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి జరుగుతున్న నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తు తరాలకి స్వతంత్ర పోరాటం స్ఫూర్తి కలిగించేందుకు ఇటువంటి చారిత్రాత్మకమైనటువంటి స్థలాలని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ స్థలం లో ప్రైవేట్ వ్యక్తులు షాపింగ్ కాంప్లెక్స్ కడుతుంటే స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు వారికి అండగా ఉండడం దారుణమన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలని కూల్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు వేసి ప్రభుత్వ స్థలం కాపాడుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు శాస్త్రి, నర్సీపట్నం టాక్స్ పేయర్ అసోసియేషన్ నాయకులు కే.త్రిమూర్తులు రెడ్డి పాల్గొన్నారు.


సమాధిని పరిశీలిస్తున్న అజశర్మ


ఆర్వో ప్లాంట్ ను ప్రారంభిస్తున్న తహశీల్దారు

హెటిరో ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి-నక్కపల్లి: నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయంలో హెటిరో డ్రగ్స్ కంపెనీ సౌజన్యంతో 20 ఎల్ పి హెచ్ ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం తహసిల్దార్ నరసింహామూర్తి చేతుల మీదుగా ఆర్ఓ ప్లాంటును ప్రారంభించారు. తహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన వారికి దాహార్తిని తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తహసిల్దారు నరసింహామూర్తి అన్నారు. కంపెనీ ప్రతినిధి సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కంపెనీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి సూచనలు మేరకు 50 వేల రూపాయలతో ఆర్ఓ ప్లాంటును కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నారాయణరావు, ఆ ఐ రవికుమార్, కంపెనీ ప్రతినిధి పి.ప్రసాద్ పాల్గొన్నారు.


పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పప్పుశెట్టి పాలెం పంచాయతీ శివారు గ్రామమైన జమ్మాదేవిపేటలో గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కాచిచల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలి

చేతులు జోడించి విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట: రోలుగుంట మండలం ఎంకే. పట్నం పంచాయతీ పెదపేట గిరిజన గ్రామంలో పాఠశాల నిర్మాణం చేపట్టాలని శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు చేతులు జోడించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేత నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ, పెదపేటలో 40 సంవత్సరాలు కిందట పాఠశాల నిర్మాణం జరిగిందని, ప్రస్తుత ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకొని పడిపోయే స్థితికి చేరిందన్నారు. దీంతో పాఠశాలలోని 22 మంది విద్యార్థులు పక్కనే ఉన్న ఎంపేట పాఠశాలకు మూడు కిలోమీటర్లు రోజు వెళ్లి వస్తున్నారన్నారు. పిల్లలు రోజుకి వెళ్లి రావడం చాలా ఇబ్బంది కరంగా ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పెదపేటలో పాఠశాల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.


నిరసన చేపడుతున్న విద్యార్థులు


ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

హెచ్ఐవిపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-చీడికాడ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో "మీకు తెలుసా" కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి పై మండలంలోని బి.సింగవరంలో ర్యాలీ చేపట్టారు. లింక్ వర్కర్ సిఎల్‌డబ్ల్యు పి.సూర్యకళ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. లైంగికంగా సంక్రమించే వ్యాధి అని తెలిపారు. హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పనకు, హెచ్.ఐ.వి పరీక్షలు చేసుకునేందుకు ముందు కొచ్చేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్.హెచ్‌పి సావిత్రి, ఏఎన్ఎం పి.పుష్ప, ఆశాలు లక్ష్మి, నూకరత్నం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల అందజేత


ట్యాబ్‌లను అందజేస్తున్న పైలా ప్రసాదరావు

ప్రజాశక్తి -మాడుగుల: మాడుగులలో తమ విద్యా సంస్థలైన శ్రీ విజ్ఞాన్ హైస్కూల్‌ను సంస్థల అధినేత పైల ప్రసాదరావు శుక్రవారం సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందికి ట్యాబ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వేగవంతమైన విద్యాభ్యాసం కోసం డిజిటల్ లెర్నింగ్ పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ట్యాబ్ ల సాయంతో పాఠ్యాంశాలను మరింత సులభంగా, ఆసక్తికరంగా బోధించవచ్చని తెలిపారు. డిజిటల్ క్లాసులు, స్మార్ట్ క్లాసులు, ప్రొజెక్టర్లు, ఇంటరాక్టివ్ బోర్డులు, హై-స్పీడ్ ఇంటర్నెట్ వంటి పరికరాలను అందజేస్తున్నట్లు పైల ప్రసాదరావు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక పరికరాలను సమకూర్చి పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పైల కొండలారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

ప్రజాశక్తి: రావికమతం: 2025-26 విద్యా సంవత్సరానకిగాను దివ్యాంగ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాలకు 9,10 తరగతులు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోపు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథ నాయుడులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరం మండలం నుండి 23 మంది దివ్యాంగ విద్యార్థులు ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని, స్కాలర్షిప్ నగదు అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం కూడా వారు 31వ తేదీలోపు రెన్యూవల్ చేసుకోవాలన్నారు.కొత్తగా దరఖాస్తు చేసుకునే దివ్యాంగ విద్యార్థులు యూ.డి.ఐ.డి కార్డు, ఆధార్ కార్డు, ఇన్కమ్ సర్టిఫికెట్ , రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్, బ్యాంక్ ఎకౌంట్, కుల ధృవీకరణ పత్రములుతో నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేషనల్ స్కాలర్షిప్ కు ఎంపికైన శారీరక వైకల్యం గల దివ్యాంగ విద్యార్థులకు సంవత్సరానికి రూ.9000, మానసిక, వినికిడిలోపం దివ్యాంగ విద్యార్థులకు రూ.11 వేలు, దృష్టి వైకల్యం దివ్యాంగ విద్యార్థులకు రూ.12,400, కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు రూ. 14,600 చొప్పున మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు


నక్కపల్లిలో కేక్ కట్ చేస్తున్న చిరు అభిమానులు

ప్రజాశక్తి- నక్కపల్లి: నక్కపల్లిలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మీగడ సత్తిబాబు, లంక శ్రీనివాసరావు, కొల్నాటి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేపట్టారు. చిరు అభిమానులు తూము కామేష్, పెద్దిరెడ్డి రమేష్, కేవీ సత్యనారాయణ, ఆకేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపమాకలో చిరు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో .సంఘం అధ్యక్షులు బాబ్జి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

నర్సీపట్నం టౌన్: జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినికేతన్ పాఠశాల వద్ద చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ పంచాద హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పోలువర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాడుగుల: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మాడుగులలో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక దేవి, మోదకొండమ్మ అమ్మవారి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. స్థానిక సెయింటన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మాడుగుల చిరు ఫ్యాన్స్ అసోషియేషన్స్ ఆధ్వర్యంలో బియ్యం, సరుకులు అందించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు దంగేటి సూర్యారావు, శ్రీనాదు శ్రీనివాసరావు, జవ్వాది వరహాలు, ద్రాక్షారపు రామచంద్రరావు, వెంకటేష్, సీహెచ్ మధు పాల్గొన్నారు.

అనకాపల్లి : మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా స్థానిక రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం మొక్కలు నాటారు. జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి భీమరశెట్టి రాంకీ పాల్గొని మొక్కలు నాటారు.

భీమునిపట్నం : మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక చిరంజీవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడో వార్డు వాణిజ్య సముదాయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ , ఆసుపత్రి పిఆర్ఓ ప్రతాప్ పాల్గొన్నారు.

డెంగీ కేసు నమోదుతో

టి.అర్జాపురంలో ఎంఏఒ పర్యటన

ప్రజాశక్తి-రావికమతం: మండలంలోని టి. అర్జాపురం గ్రామానికి చెందిన కోసిరెడ్డి లక్ష్మికి ఇటీవల డెంగీ సోకడంతో గురువారం అసిస్టెంట్ మలేరియా అధికారి (ఏఎమ్ఒ) సత్యనారాయణ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఏఎమ్ఒ మాట్లాడుతూ, ఎడిస్ దోమ కుట్టడంతో డెంగీ వ్యాధి సోకుతుందన్నారు. దీనిని టైగర్ దోమ అని కూడా పిలుస్తారన్నారు. ఈ దోమ మంచినీటిలో పెరుగుతుందని, అందుకనే ప్రజలందరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో డెంగీ బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. గ్రామానికి చెందిన కోసిరెడ్డి లక్ష్మి ప్రస్తుతం విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతుందని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. అనంతరం దోమల నివారణ మందును పిచికారి చేయించారు. గ్రామంలో వ్యాధి సోకకుండా ఉండేందుకుగాను శానిటేషన్ పనులపై దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు, సబ్ యూనిట్ అధికారి రమణ, హెచ్‌వి ఎర్రమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మోనిక, ఏఎన్ఎం సత్యవతి, హెల్త్ అసిస్టెంట్ గోవింద ల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఏఒ



ప్రశంసా పత్రాలు ఇస్తున్న హెచ్ఎం జయశ్రీ

ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో పెదబోదుగల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పద్యపఠనంలో విశేష ప్రతిభను కనబరుస్తున్నారని తెలుగు పాధ్యాయులు ఎన్‌విఎస్ ఆచార్యులు అన్నారు. అనర్ఘ శతక పద్యపఠనం వ్యవస్థాపకులు తోపెళ్ళ బాల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిరాటంకంగా జూమ్ అంతర్జాల మాధ్యమం ద్వారా నిర్వహిస్తున్న బాలల పద్య పఠనం పోటీలలో విద్యార్థులు చక్కగా రాణిస్తున్నారన్నారు. జులై నెలలో జూమ్ అంతర్జాల మాధ్యమం ద్వారా నిర్వహించిన పద్య పఠనం పోటీల్లో వివిధ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం జయశ్రీ చేతులమీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ, మాతృభాషపై పట్టు సాధించడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.ఫాల్గుణరావు, ఎవిఎల్ ఎన్ కుమారి, నాగేశ్వరరావు, పద్మావతి, రమేష్ బాబు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖులతో చైత్ర దీపిక

వరల్డ్ రోలర్ స్కేటింగ్ పోటీలకు చైత్ర దీపిక

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నానికి చెందిన రోలర్ స్కేటర్ పి. చైత్ర దీపిక ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ 2025లో భారత్ తరపున ఆడనుంది. ఈ పోటీలు ఆగస్టు 28 నుంచి 31 వరకు క్వీన్స్‌ల్యాండ్‌లోని మౌంట్ వారెన్‌లో నిర్వహిం చనున్నారు. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో ఆస్ట్రేలియన్ హై కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో చైత్ర దీపికతో పాటు అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామా, వడ్లాని హృతిక్ పాల్గొన్నారు. నర్సీపట్నానికి చెందిన చైత్ర దీపిక అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడంతో స్థానికులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.



విచారణ చేస్తున్న ఎంఇఒలు

సర్పంచ్ ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సీహెచ్. నాగాపురం పాఠశాలలో ఇటీవల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో జెండా ఆవిష్కరణలో గ్రామ ప్రధమపౌరుడైన తనను పిలిచి తాను వచ్చేలోపు మాజీ సర్పంచ్ కొలగాని రామారావుతో జెండా ఆవిష్కరణ చేశారంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపధ్యంలో జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై విచారణ చేయాలని ఎంఇఒలను ఆదేశించారు. ఈ నేపధ్యంలో శుక్రవారం గ్రామంలో ఎంఇఒలు సత్యనారాయణ, కృష్ణప్రసాద్ విచారణ చేపట్టారు. సర్పంచ్ రఘు రామచంద్రరావు, స్కూల్ కమిటీ చైర్మన్ అప్పారావు, మాజీ సర్పంచ్, గ్రామస్థుల నాయకుల సమక్షంలో విచారణ చేశారు. సర్పంచ్ తాను వచ్చేసరికి మాజీ సర్పంచ్ జెండా ఆవిష్కరిస్తున్నారంటూ వీడియోను అధికారులకు చూపించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎంఇఒలు తెలిపారు.

ఎగుమతుల్లో 9.82శాతం వృద్ధి

- ఎపిలో రెండు కొత్త సెజ్ యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం
- విఎస్ఇజెడ్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల

ప్రజాశక్తి,-ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం స్పెషల్ ఎకనమిక్ జోన్ (విఎస్ఇజెడ్) 2025 ఏప్రిల్-జూన్ మొదటి త్రైమాసికంలో రూ.58,565 కోట్ల ఎగుమతులను నమోదు చేసిందని విఎస్ఇజెడ్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల వెల్లడించారు. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 9.82శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఇందులో సేవా ఎగుమతులు రూ.42,766 కోట్లు వస్తువుల ఎగుమతులు రూ.15,799 కోట్లు ఉన్నాయన్నారు. ఇక విఎస్ఇజెడ్ దువ్వాడ జోన్ విషయానికొస్తే, 2025 ఏప్రిల్-జూన్ తొలి క్వార్టర్‌లో జోన్‌లో 156శాతం వృద్ధితో రూ.1,834 కోట్ల ఎగుమతులను నమోదు చేసింది. ఇందులో వస్తువుల ఎగుమతులు రూ.1,832 కోట్లు, సేవల ఎగుమతులు రూ.1.93 కోట్లు. ఉన్నాయన్నారు. ఈ ఏడాది మార్చి నెలాఖరుకు విఎస్ఇజెడ్ రూ.1,26,635.46 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 6,03,474 మందికి ఉపాధిని కల్పించిందన్నారు.

ఎపిలో రెండు కొత్త సెజ్ యూనిట్లకు ఆమోదం

ఈఏడాది ఏప్రిల్-జూన్ కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏడు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు కొత్త సెజ్ యూనిట్ల ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎపిలో ఆమోదించిన యూనిట్లలో దువ్వాడ జోన్ పరిధిలోని సబ్‌స్ట్రేట్స్ మాన్యుఫ్యాక్చర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు ప్రీఫ్యాబ్ స్ట్రక్చరల్ స్టీల్ మెంబర్స్, వాల్యూమెట్రిక్ పాడ్‌ల తయారీకి అలాగే, ఎంఐఎస్ఒ రిబ్బన్ ప్రైవేటు లిమిటెడ్‌కు బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ లిమిటెడ్‌లో డెకరేటివ్ రిబ్బన్లు, బోస్ తయారీకి ఆమోదం లభించిందన్నారు. కొత్తగా ఆమోదించిన రెండు సెజ్ యూనిట్లు రూ.1303.05 కోట్ల పెట్టుబడిని, 5469 మందికి ఉపాధిని అందిస్తాయని శ్రీనివాస్ ముప్పాళ్ల తెలిపారు.



శ్రీనివాస్ ముప్పాళ్ల

మట్టి వినాయక ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-మాడుగుల:మాడుగులలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి నష్టం చేకూరదన్నారు.గాలి నీరు వాయు కాలుష్యం జరగకుండా పర్యావరణాన్ని కాపాడుతుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. సోమవారం ఉదయం 11గంటలకు మాడుగుల స్థానిక బస్టాండ్ వద్ద మట్టి గణపతి ప్రతిమలును ప్రజలకు ఉచితంగా అందిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.



ఎమ్మెల్యేకు మట్టి విగ్రహాన్ని ఇస్తున్న ట్రస్టు సభ్యులు

మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: వినా యక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో సూచించారు. మండపాల్లో దీపాలు వెలిగించి ఉంచరాదన్నారు. రవాణాకు ఆటంకాలు కలిగించవద్దని తెలిపారు. మండపాలు పెట్టుకోవడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దీని కోసం ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదన్నారు. ఊరేగింపులు, ని మజ్జనం సమయాల్లో గుర్తించిన ప్రదేశాల్లోనూ మాత్రమే చేయాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



లంకెలపాలెం రహదారిపై రాస్తారోకో చేస్తున్న కార్మికులు

బొగ్గు, ఫ్లైయాష్ కాలుష్యం నుండి కాపాడాలని రాస్తారోకో

ప్రజాశక్తి-పరవాడ : బొగ్గు, ఫ్లైయాష్ రవాణా వల్ల వచ్చే ధూళి, కాలుష్యాన్ని అరికట్టి లంకెలపాలెం ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం లంకెలపాలెంలో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీలు పరిమితికి మించి అధిక లోడలతో ప్రయాణించడం, ఎన్టిపిసి ఫ్లైయాష్ లారీలపై టార్ఫాలిన్లు కట్టకుండా ప్రయాణించడం వల్ల తీవ్రమైన కాలుష్యం వెదజల్లుబడుతుందని తెలిపారు. పరవాడ ఫార్మాసిటీ కాలుష్యానికి బొగ్గు, ఫ్లైయాష్ కాలుష్యం తోడు కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల లంకెలపాలెంలో షాపులు మూసుకోవాల్సి వస్తుందని, ఆటోలు నడపలేని పరిస్థితి ఏర్పడిందని, దీంతో ముఠా కార్మికులకు పనులు లేక పస్తులు ఉంటున్నారని వాపోయారు. ఆర్టీవో, పోలీస్, రెవెన్యూ అధికారులు బొగ్గు, ఫ్లైయాష్ లారీలపై దాడులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కరణం వెంకట్రావు, ఖాతా వెంకటస్వామి, వి.పద్మ, ఎస్.నానాజీ అమ్మ, అప్పారావు, శ్రీను, కనకారావు, పాల్గొన్నారు.

వృత్తి విద్యపై అవగాహనకు ఇండస్ట్రియల్ విజిట్

ప్రజాశక్తి-పరవాడ : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బ్యూటీ అండ్ వెల్నెస్ ట్రేడ్‌లో చదువుతున్న విద్యార్థినులకు వృత్తి విద్యపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. వొకేషనల్ ట్రైనర్ కె.జ్యోతిర్మయి, పీడీ కె.శ్రీదేవి విద్యార్థినులను అనకాపల్లి రిలాక్స్ పార్లర్‌కు తీసుకువెళ్లారు. అక్కడ వారికి బ్యూటీ అండ్ వెల్నెస్ రంగంలో ప్రస్తుత ధోరణులు, నైపుణ్యాల ప్రాధాన్యం, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాక్టికల్ అనుభవం పెంపొందించుకోవడానికి ఇలాంటి ఫీల్డ్ ట్రిప్స్ ఎంతో ఉపయోగకరమని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జి.రాజశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26న ముఠా కార్మిక సంఘం జిల్లా మహాసభ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ముఠా కార్మిక సంఘం జిల్లా మహాసభ అచ్చుతాపురంలో ఈ నెల 26న మంగళవారం జరుగుతుందని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆర్ రాము తెలిపారు. ఈ సందర్భంగా ముఠా కార్మికులతో ఆయన మాట్లాడుతూ ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లాలం నరసింగరావు, రాజాన సత్తిబాబు, వాసు, తాతారావు, శంకర్రావు, గణేషు తదితరులు పాల్గొన్నారు.